క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో మహా పడిపూజ



పడిపూజలో భక్తులు, నాయకులు

కడ్తాల్: అయ్యప్పస్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. మండల పరిధి మైసిగండి శివాలయంలో శనివారం గురుస్వాములు బీముడు ఆధ్వర్యంలో మహా పడిపూజ, ఇరుముడి ధారణ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేసిన దాతను మాలధారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్వాములు గండికోట శ్రీను, శేఖర్, రాంచంద్రి, నరేందర్‌రెడ్డి, నాగార్జున, వెంకటేశ్, మహేశ్‌గౌడ్, సైదప్ప, కిరణ్, భక్తులు పాల్గొన్నారు.

పోచారానికి బస్సు సౌకర్యం కల్పించండి



డిపో అధికారికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం రూరల్: పోచారం గ్రామానికి ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు శనివారం ఇబ్రహీంపట్నం డిపో సీఐ రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ.. కొంత కాలంగా పోచారం గ్రామానికి బస్సులు రావడం లేదని పేర్కొన్నారు. దీంతో రవాణా సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు చదువు నిమిత్తం మండల కేంద్రం, ఇతర ప్రాంతాలకు వెళ్లలేక పోతున్నారని వెల్లడించారు. దీనికి స్పందించిన డిపో సీఐ.. బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్‌టీఐ వెంకటేశ్, ఏడీసీ సదానంద్, కుమార్, శ్రీధర్, భరత్ కుమార్, వినయ్, మస్తాన్, వరుణ్‌తేజ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో భక్తులు

ఆమనగల్లు: పట్టణంలోని ఎంబీ ప్రేయర్ టవర్ చర్చిలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జీకె రూఫస్ సందేశం వినిపించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో బాబ్జి, అన్నపూర్ణ, మంజుల, కమల, రాములు, నరేందర్, నిఖిత, చందు, లత, లాజర్, గ్రేసీ, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అయ్యప్ప భక్తులు



మొక్కలు నాటుతున్న అయ్యప్ప భక్తులు, నాయకులు

కడ్తాల్: గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా, రాజ్యసభ మాజీ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణకు అయ్యప్ప భక్తులు ముందుకు వచ్చారు. శనివారం మండల పరిధి మైసిగండి శివాలయం, రామాలయాల పరిసరాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మాజీ సభ్యుడు ఆనంద్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, భూనాథ్, అయ్యప్ప స్వాములు భీముడు, నరేందర్‌రెడ్డి, చంద్రయ్య, వెంకటేశ్, మహేశ్, శ్రీను ఉన్నారు.

వీరాంజనేయస్వామి సన్నిధిలో పూజలు

కడ్తాల్: మండల పరిధి అన్మాస్‌పల్లి వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం కంబాలపల్లి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ఫలపంచామృతాభిషేకం, సింధూర ధారణ, పత్రపూజలు, నాగవల్లి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు జగన్ దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రాజుగౌడ్, కృష్ణయ్య, గంపరాములు గుప్తా, కేశవులు, అనిల్, శేఖర్, అంజయ్య, ఈశ్వరయ్య, భజనమండలి వెంకట్‌రెడ్డి, జగన్‌గౌడ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక ప్రాధాన్యం

- విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- బాలబాలికలకు పోషకాహారం అందించడమే ధ్యేయం
- ఎంపీడీఓలు, ప్రజాప్రతినిధులు
- నూతన డైట్ మెనూ ప్రారంభం



ఆమనగల్లు: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆమనగల్లు: 'విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. విద్యార్థుల సంక్షేమం కోసం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల డైట్ చార్జీలు పెంచింది. ఎన్నడూ లేనంతగా డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్‌కు 200శాతం పెంచడం విప్లవాత్మకమైన నిర్ణయం'అని మున్సిపల్ కమిషనర్ వసంత అన్నారు. పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహంలో శనివారం నూతన డైట్ మెనూను మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, ప్రభుత్వం వైద్యాధికారి డాక్టర్ పరిక్షిత్ నరేంద్ర, వసతిగృహ సంక్షేమాధికారి నేనావత్ గోపాల్, సీనియర్ అసిస్టెంట్ రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విప్లవాత్మక నిర్ణయం

కడ్తాల్: ఎస్సీ, బీసీ, మైనార్టీ, గిరిజన సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కస్తూర్బాలో విద్యనభ్యసిస్తున్న బాలబాలికలకు డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మమైనదని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతిగృహం, ఆశ్రమ పాఠశాలలో కామన్‌డైట్ మెనూను ఎంపీడీఓ సుజాత, వసతి గృహ సంక్షేమాధికారి రాములు, ఏఈ శ్రీలతలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, చదువులో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు బిక్యానాయక్, బీచ్యానాయక్, షాబుద్దీన్, రాజేశ్, రవి, యాదయ్యగౌడ్, మల్లేశ్ గౌడ్, రామచంద్రయ్య తదితరులు ఉన్నారు.

మాడ్గులలో..

మాడ్గుల: విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ పద్మావతి అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ,బీసీ, బాలుర సంక్షేమ వసతి గృహాల్లో కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. ఇందులో ఏఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.

మంచాలలో..

మంచాల: విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని లేబర్ అసిస్టెంట్ కమిషనర్ ప్రభావతి అన్నారు. న్యూ డైట్ మెనూ ప్రారంభం సందర్భంగా మండల పరిధి నోముల మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఇందులో ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, ఏటీపీ భరత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆరుట్ల మోడల్‌స్కూల్‌లో తహసీల్దార్ వెంకట ప్రసాద్ రావు, ఎంఈఓ రాందాస్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



మాడ్గుల: వసతిగృహ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ పద్మావతి, ఏఓ అరుణ



మంచాల: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న లేబర్ అసిస్టెంట్ కమిషనర్ ప్రభావతి తదితరులు

క్రమశిక్షణతో మెలగాలి

రాచకొండ సీపీ సుధీర్ బాబు

అబ్దుల్లాపూర్‌మెట్: 'విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. క్రమశిక్షణతో మెలగాలి' అని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. మండల పరిధి బాట సింగారం మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సమీకృత బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆయన శనివారం కామన్‌డైట్ మెనూను ప్రారంభించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే డైట్ చార్జీలు పెంచి, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ ఏర్పాటు చేసిందని వెల్లడించారు.



ఎస్సీ బాలుర వసతి గృహంలో కూరలను పరిశీలిస్తున్న సీపీ

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అన్నదాతలకు అండగా ఉంటాం
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారం



పాలకవర్గం ప్రమాణస్వీకారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని తెలిపారు. లబ్ధిపొందని వారుంటే తమదృష్టికి తేవాలని సూచించారు. శనివారం ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సభ్యులు రైతులకు అందుబాటులో ఉండాలని, మార్కెట్‌ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని సూచించారు. మార్కెట్ యార్డులో కొత్తగా నిర్మించిన దుకాణ సముదాయాన్ని ప్రారంభించి, మార్కెట్‌కు ఆదాయం సమకూరేలా అద్దెకు ఇవ్వాలని పేర్కొన్నారు. గత అనుభవంతో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి.. మార్కెట్‌ను అభివృద్ధి పర్చాలని సూచించారు. ఇదిలా ఉండగా.. శేరిగూడలోని ఉప్పరిగూడ పీఏసీఎస్ సమావేశ మందిరాన్ని ఆ సంఘం చైర్మన్ పాండు రంగారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అదే విధంగా పీఏసీఎస్ సహకారంతో సీతారాంపేటలో నిర్మించిన గోదాంను ప్రారంభించారు. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, మున్సిపల్ చైర్మన్లు, కప్పరి స్రవంతి, మర్రి నిరంజన్‌రెడ్డి, గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మహిపాల్, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

భక్తిభావంతో మానసిక ప్రశాంతత

ఆలయాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

మంచాల: భక్తిభావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండల పరిధి సల్లిగుట్టతండాలో కొత్తగా నిర్మించిన ఆలయంలో అభయాంజనేయ స్వామికి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేయించి మాట్లాడారు. చారిత్రాత్మకమైన ఆలయాల అభివృద్ధికి దేవాదాయ శాఖ సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వీఆర్‌వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు విష్ణు వర్ధన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, డైరెక్టర్లు ఎల్లేష్, పాండు, నాయకులు రమాకాంత్‌రెడ్డి, జంగయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్2 పరీక్షలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

హయత్‌నగర్: టీజీపీఎస్సీ నిర్వహించనున్న గ్రూప్–2 పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం ఆది,సోమవారం ప్రత్యేక బస్సులు తిప్పనున్నామని హయత్‌నగర్–1 డిపో మేనేజర్ విజయ్ శనివారం తెలిపారు. ఇందుకోసం ఎల్‌బీనగర్, హయత్‌నగర్ బస్టాండ్లలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మజీద్‌పూర్‌లోని అవంతి, కేవికే కళాశాలలకు కుంట్లూర్ పల్లవి ఇంజినీరింగ్ కళాశాలల పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ఎల్‌బీనగర్ నుంచి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సును నడపనున్నామని, దీనిని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

రేపటి నుంచి గీత కార్మికులకు శిక్షణ

ఆమనగల్లు: తాటిచెట్లు ఎక్కే గీత కార్మికులకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం అందజేస్తుందని ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్ తెలిపారు. శనివారం ఎక్సైజ్ ఠాణాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16 నుంచి గీత కార్మికులకు శిక్షణ ఇస్తామన్నారు. ఇప్పటికే ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలో 53 మందికి రక్షణ కిట్లు అందజేశామని చెప్పారు. తాటిచెట్లు ఎక్కి, లైసెన్స్ కలిగిన వారికి శిక్షణ ఇస్తామని స్పష్టం చేశారు. అనంతరం కిట్లు పంపిణీ చేస్తామని వెల్లడించారు.

బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధి చంద్రాయణపల్లితండాలో బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు. శనివారం నిర్వహించిన 199 బూత్ కమిటీ సమావేశంలో కౌన్సిలర్ లక్ష్మణ్.. కమిటీని నియమించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, కృష్ణనాయక్, లస్కర్, గోపాల్, రాములు, సోమ్లు, లక్య, దేవ్‌సింగ్, రమేశ్, రాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- సర్వే ఆధారంగా లబ్ధిదారుల గుర్తింపు
- మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

మహేశ్వరం: ఇందిరమ్మ కమిటీలతో పారదర్శక పాలన కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేఎల్లార్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంక్షేమ పథకాలను పేదలకు అందించేందుకు వారధులుగా పని చేస్తారన్నారు. ప్రజాపాలనలో ఇచ్చిన అర్జీల ఆధారంగా అధికారులు సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తిస్తారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ కమిటీలను పర్యవేక్షించేందుకు 5 నుంచి 8 మందిని ప్రత్యేక పరిశీలకులను నియమించామని తెలిపారు. ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం, స్థలం లేని వారికి డబుల్ బెడ్రూం ఇస్తామని వెల్లడించారు. అంతకు ముందు ఇందిరమ్మ కమిటీ పరిశీలకులతో ఆయన సమావేశమయ్యారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రవాపు ఇజ్రాయేల్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, వత్తుల రఘుపతి, కూన యాదయ్య, కృష్ణానాయక్, చాకలి యాదయ్య, అందుగుల సత్యనారాయణ, రాజునాయక్, బాల్‌రాజ్, లాజర్, సుభాష్, జంగయ్య, శివ, పరమేశ్ పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేఎల్లార్

అభివృద్ధి పనులు వేగిరం

మేయర్ చిగురింత పారిజాత



నాదర్‌గుల్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజలలో రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని మేయర్ చిగురింత పారిజాత అన్నారు. శనివారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లోని రఘుహోమ్స్ కాలనీలో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట శ్రీధర్‌రెడ్డి, గూడెపు ఇంద్రసేనా, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్‌యాదవ్, బంగారి శంకర్, మురళీమోహన్, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

మల్లికార్జుననగర్‌లో..

కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ మల్లికార్జుననగర్ కాలనీలో సీసీరోడ్డు నిర్మాణ పనులను మేయర్ పారిజాత ప్రారంభించారు. కాలనీల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్‌రెడ్డి, నాయకులు రామోజీ శ్రీశైలం, లక్కిశెట్టి మనోహర్, భాను, కాలనీవాసులు, మహిళలు ఉన్నారు.

రైతుల్లో 'హై'టెన్షన్

- విద్యుత్ లైన్లతో నష్టపోతున్నాం
- 765 కేవీ పోల్ సర్వేను నిలిపివేయాలి
- అన్నదాతలు, నాయకుల డిమాండ్
- పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ అధికారులతో సమావేశం

కడ్తాల్: హైటెన్షన్ 765కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ పోల్ సర్వే మార్కింగ్‌ను నిలిపివేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఇప్పటికే మండలం మీదుగా నాలుగు లైన్లు వెళ్లడంతో తీవ్రంగా నష్టపోయామని పేర్కొన్నారు. కొత్తగా మరో లైన్ వేయడం వలన వీధిన పడతామని వాపోయారు. శనివారం నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బీదర్ పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ డీజీఎం సంతోష్ కుమార్, ఫీల్డ్ ఇంజినీర్ గణేశ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, నాయకులు మాట్లాడారు. ప్రాంత రైతులకు సమాచారం ఇవ్వకుండా బీదర్ పవర్ గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ అథారిటీ ద్వారా బళ్లారి నుంచి జిల్లాలోని మీర్ఖాన్ పేట్ వరకు హైటెన్షన్ లైన్ సర్వే చేయడం ఎంత వరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని కడ్తాల్ రెవెన్యూ పరిధిలో సర్వే మార్కింగ్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి 5 కిలో మీటర్ల దూరంలో అగ్రికల్చర్, ప్రభుత్వ భూములు ఉన్నాయని, అక్కడి నుంచి లైన్ తీయాలని కోరారు. లేని పక్షంలో సర్వేను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గోపాల్, రైతులు రాములు, జంగయ్య, తిరుపతిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, పెంటారెడ్డి, పాండు, రాజేశ్, రవి, మల్లేశ్, గణేశ్, శేఖర్ రెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు.



ట్రాన్స్‌మిషన్ అధికారులతో మాట్లాడుతున్న రైతులు, నాయకులు

19నుంచి లయన్స్‌క్లబ్ ఫోరం సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

ఆమనగల్లు: నగరంలోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ నెల 19నుంచి 21 వరకు లయన్స్ క్లబ్ ఇసామే ఫోరం సదస్సులు నిర్వహిస్తున్నట్లు క్లబ్ ఏరియా లీడర్, ఇసామే ఫోరం కార్యదర్శి నరేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఏటా ఫోరంలోని సభ్యదేశాలైన ఇండియా, సౌత్ ఏసియా, మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఏదో ఒక చోట సదస్సు నిర్వహిస్తామని వెల్లడించారు. 15 ఏళ్ల అనంతరం ఈసారి నగరంలో ఫోరం సదస్సు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సదస్సులో ఆయా దేశాల లయన్ సభ్యులు పాల్గొంటారని వివరించారు. సమావేశంలో లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వర్‌రావ్, మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, క్లబ్ ప్రతినిధులు మహేందర్‌కుమార్ రెడ్డి, సత్యనారాయణ, అంజయ్య, శ్రీను, లక్ష్మారెడ్డి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, ప్రేమ్‌కుమార్, చంద్రశేఖర్, రమేశ్, యాదయ్య, క్లబ్ పీఆర్‌ఓ పాష తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గంతో కేసుల పరిష్కారం

- లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి
- న్యాయమూర్తి స్వరూప



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న న్యాయమూర్తి స్వరూప

ఆమనగల్లు: రాజీయే రాజమార్గం. కక్షిదారులు రాజీద్వారా కేసులు పరిష్కరించుకోవాలని జూనియర్ సివిల్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప అన్నారు. పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో మొత్తం 113 కేసులు పరిష్కరించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ.. కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి సమయం, డబ్బు వృథా చేసుకోకుండా లోక్ అదాలత్ ద్వారా రాజీపడి కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీపీ కార్తీక్, సీఐలు ప్రమోద్‌కుమార్, శివప్రసాద్, బద్యనాథ్‌చౌహాన్, ఎస్‌ఐలు వెంకటేశ్, శ్రీకాంత్, న్యాయవాదులు ఆంజనేయులు యాదవ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

సత్వరన్యాయం

ఇబ్రహీంపట్నం: లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం లభిస్తుందని, కక్షిదారులు రాజీతో కేసులను పరిష్కరించుకోవాలని ఇబ్రహీంపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి సూచించారు. జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో భాగంగా పట్నం న్యాయస్థానంలో 399 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షణికావేశంలో కేసుల్లో చిక్కుకొని ఎంతో మంది ఇబ్బంది పడుతుంటారని పేర్కొన్నారు. అలాంటి వారు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, న్యాయవాదులు వేణుగోపాల్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల మధ్య కెమికల్ డంప్!



సుద్దపల్లి గ్రామం రైతు పొలంలో బోరుబావి నుంచి వస్తున్న కలుషిత నీరు

- గుట్టుగా రసాయనాల పారబోత
- కలుషితం అవుతున్న భూగర్భ జలాలు

మాడ్గుల: చుట్టూరా పచ్చని పంట పొలాలు. మధ్యలో జాతీయ రహదారి. దాని పక్కనే గుర్తుతెలియని వ్యక్తులు గుట్టుగా రసాయనాలు కలిసిన నీటిని డంప్ చేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు కలుషితం అవడమే కాకుండా.. ప్రాంత ప్రజలు తీవ్ర దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మండల పరిధి సుద్దపల్లి గ్రామ పరిధిలోని రమణంపల్లి రెవెన్యూ శివారు హైదరాబాద్, నాగార్జున సాగర్ హైవే పక్కన రసాయనాలు కలిసిన నీటిని గుర్తుతెలియని వ్యక్తులు ట్యాంకర్లలో తెచ్చి డంప్ చేస్తున్నారని ప్రాంత రైతులు తెలిపారు. వ్యర్థ జలాలతో స్వచ్ఛమైన భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని వాపోయారు. బోరు బావుల నుంచి రంగుమారిన నీరు వస్తుందని పేర్కొంటున్నారు. దుర్వాసనతో పొలాల్లో పనులు చేసుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆ నీటిని తాగిన వారు వాంతులు, విరేచనాలతో ఆస్పత్రి పాలవుతున్నారని ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, కలుషిత జలాలను పారబోస్తున్న వారిని గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



హైవే పక్కన రసాయనాలు పారబోసిన ప్రాంతం

కమ్యూనిటీ నిర్మాణం పూర్తి

తుక్కుగూడ: పుర ప్రజల సౌకర్యార్థం ఏడేళ్ల క్రితం ప్రారంభించిన బీసీ కమ్యూనిటీ హాల్ (మినీ ఫంక్షన్ హాల్) నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. ఇక ప్రారంభమే తరువాయి. ఈ భవన నిర్మాణానికి 2016–17లో నాటి రాజ్యసభ సభ్యుడు తూళ్ల దేవేందర్‌గౌడ్ ఎంపీ నిధుల రూ.70 లక్షలు కేటాయించారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మాణం చేపట్టగా.. నిధుల లేమితో అసంపూర్తిగా మిగిలిపోయింది. ఈ నేపథ్యంలో ఈ భవనాన్ని వినియోగంలోకి తేవాలన్న సంకల్పంతో రెండు నెలల క్రితం పురపాలక మండలి సభ్యులు, కౌన్సిల్ సమావేశంలో కమ్యూనిటీ హాల్‌కు మున్సిపల్ నిధుల నుంచి రూ.25 లక్షలు కేటాయించారు. అనంతరం పనులు చేపట్టారు. అసంపూర్తి పనులు పూర్తి చేశారు. త్వరలో ప్రారంభించేందుకు పాలక మండలి సభ్యులు, అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.